కథ

''డాక్టర్, నాకు కల వస్తుందేమోనన్న భయంతో నిద్ర పట్టటంలేదు'' అతడిని పరిశీలనగా చూశాను. చదువుకున్నవాడిలాగే ఉన్నాడు. అయితే మానసిక శాస్త్రం చదివిన తరువాత, కనబడే మనిషిని చూసి మనసుని నిర్ధయించటం కుదరదని అర్థమయింది.
''కలలు వస్తాయని భయంగా ఉందా? లేక ఒకే కల మాటి మాటికీ వచ్చి భయపెడుతోందా?'' అడిగాను.
''ఒకే కల వస్తోంది. సీరియల్‌గా వస్తోంది'' అతడి కదలికలను జాగ్రత్తగా గమనిస్తున్నాను. వ్యక్తి మానసిక స్థితిని అంచనా వేయటంలో 'బాడీ లాంగ్వేజి' ప్రధాన పాత్ర వహిస్తుంది.
''ఎందుకని, అదేమైనా పీడకలనా?'' అడిగాను.
''పీడకల కన్నా ఇంకా పెద్ద స్థాయి పదం ఏదైనా ఉంటే, అటువంటి కల అని చెప్పవచ్చు''

# కల కానిది...

కస్తూరి మురళీకృష్ణ



''అంటే?''

''అంటే, నాకు కలలో దయ్యం సెవెన్ సీటర్ కనిపిస్తోంది'' నిటారుగా కూర్చున్నాను.

''మీ కలలో కనిపించేది దయ్యమేనని ఎలా చెప్పగలరు?''

''నా పేరు శరత్‌కుమార్. నేను సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను, నా భార్య నా సహోద్యోగి. ప్రేమించి పెళ్లి చేసుకున్నాం. పెద్దలకు మా పెళ్లి నచ్చలేదు. మాతో సంబంధాలు తెంపుకున్నారు. మేము పట్టించుకోలేదు. ప్రేమతో సర్వం మరిచాం. పెళ్ళయి నెల పూర్తయింది. ఇంతలో వాళ్ల అమ్మకు సీరియస్‌గా ఉందని తెలిసింది. తను వెళ్లి చూస్తానంది. నేను వెళ్లమన్నాను. నన్ను రమ్మంది. నేను రానన్నాను. నన్ను విడిచి వెళ్లలేనంది. నేను ఒప్పించాను. వాళ్ల అమ్మ పరిస్థితి సీరియస్‌నెస్ చూసి వచ్చేయమన్నాను. సంధ్యకు సెవెన్ సీటర్లంటే భయం. కానీ, ఆరోజు నాకు ఆఫీసుకి ఆలస్యం అవుతోందని బలవంతాన, తనకు ఇష్టం లేకున్నా సెవెన్ సీటర్‌లో ఎక్కించాను. అయిష్టంగా ఎక్కింది. నేను బండి స్టార్ట్ చేసేలోగా పెద్ద శబ్దం వినిపించింది. మలుపు తిరుగుతున్న సెవెన్ సీటర్‌ని లారీ గుద్దేసింది. పరుగెత్తాను. భయంకరంగా ఉంది దృశ్యం. ఆటోలోని వాళ్లంతా పచ్చడి పచ్చడి అయ్యారు. ఆ మాంసాల ముద్దల్లో ఓ మాంసం ముద్దలా పడి ఉంది సంధ్య. కొన ఊపిరిలో ఉంది. నా చేతుల్లోనే మరణించింది. మరణిస్తూ నన్ను వదలి వెళ్లలేనంది. అప్పుడే చావాలని లేదంది'' ముఖం చేతుల్లో దాచుకుని, వెక్కి వెక్కి ఏడవసాగాడు శరత్‌కుమార్.

''ఇది జరిగి ఎన్ని రోజులయింది?'' అడిగాను. గాయం తగిలిన తొలి నాళ్లలో నొప్పి ఎక్కువగా ఉంటుంది. రాను రాను తీవ్రత తగ్గుతుంది.

నా అంచనా నిజమేన్నట్టు ''మూడు వారాలయింది'' అని చెప్పాడు శరత్‌కుమార్.

''కల ఎప్పటి నుంచి వస్తోంది?''

''సంఘటన జరిగిన తరువాత వారం రోజులు నేను నిద్రపోలేదు. ఎందుకంటే, కాస్త కన్ను అంటుకోగానే కళ్ల ముందు అస్పష్టంగా ఓ సెవన్ సీటర్ కనిపించేది. అది సరిగ్గా కనిపించకున్నా దాన్ని చూడగానే మనసు భయంతో నిండిపోయేది. వళ్లంతా వణికేది. చెమటలు పట్టి మెలకువ వచ్చేసేది. మెలకువ వచ్చినా భయంతో చాలాసేపు శరీరం వణుకుతూనే ఉండేది''

''కలలో మీ భార్యకు ఏక్సిడెంట్ అయిన సెవెన్‌సీటర్ కనిపిస్తూండి ఉండవచ్చు'' అవునన్నట్టు తల ఊపాడు. ''అది ఆ సెవెన్‌సీటర్ అని నిర్ధారణ అయ్యేందుకు ఇంకో వారం పట్టింది'' అన్నాడు.

''అంటే... కల రోజూ వచ్చేదా?''

''రోజూ కాదు... కన్నంటుకుని నిద్రపట్టగానే కనబడేది. వణకు వచ్చి మెలకువ వచ్చేది. ఇలా జరిగినప్పుడల్లా కల ఒకో అడుగు ముందుకు

జరిగేది. ఓ రోజు కాస్త ఎక్కువసేపు నిద్ర పట్టింది. కల ఎంత ఎక్కువసేపు వస్తే అంత సేపు నిద్రపడుతుంది''

అతడిని పరిశీలనగా చూశాను. నిద్రలేమి కళ్లల్లో స్పష్టంగా కనిపిస్తోంది.

''నేను రోజూ కలకోసం ఎదురు చూసేవాడిని. ఒక రోజు సెవెన్‌సీటర్ నాకోసమే ఆగినట్టు నా ముందుకు వచ్చి ఆగింది. నన్ను ఎక్కమని అభ్యర్థిస్తున్నట్టు అనిపించింది. కానీ ఎందుకో భయంగా అనిపించింది. అలా అయిదారు సార్లు జరిగింది. సెవెన్‌సీటర్ ఎక్కాలనిపిస్తోంది. ఎక్కాలంటే భయం వేస్తోంది''

''భయం ఎందుకు?''

''అది ఎక్కితే చచ్చిపోతాననిపిస్తోంది. అది నా శవ వాహనంలా అనిపిస్తోంది''

''చూడండి. మిమ్మల్ని నేర భావన బాధిస్తోంది. మీ భార్య మరణానికి మీ మనస్సు మిమ్మల్ని దోషిని చేస్తోంది. మీ మనస్సు దోష భావనను తగ్గించేందుకు అచేతన మీకు భ్రాంతిని సృష్టిస్తోంది. మీరీ భయాన్ని జయించాలి. మన మనస్సుల్లోని ఉద్విగ్నతలు భయాలు, తీరని కోరికలు కలల రూపంలో అచేతన నుంచి వచ్చి చేతనను సంతృప్తి పరుస్తాయి. మీరు సెవెన్‌సీటర్ ఎక్కేందుకు భయపడకండి. ఒక్కసారి ఎక్కి చూడండి. మీ భయాలు తీరిపోతాయి. కల కల అని తేలిపోతుంది'' ధైర్యం చెప్పాను.

''సెవెన్‌సీటర్ ఎక్కితే నాకు ఏమీ కాదంటారా?'' భయంగా అడిగాడు.


''ఏ విషయమైనా ఎంత భయపడితే, అంత పెద్ద భూతమై కూచుంటుంది. ఎదుర్కొంటే కొండ లాంటి సమస్య క్షణంలో పిండి అయిపోతుంది''

విషాదంతో వచ్చినవాడు ఆనందంగా వెళ్లాడు. భయంతో వణుకుతూ వచ్చినవాడు ధైర్యంగా వెళ్లాడు. రెండు రోజుల తరువాత మళ్లీ వచ్చాడు. కళ్లల్లో బెదురు స్పష్టంగా కనిపిస్తోంది.

''మళ్లీ వచ్చిందా కల?'' అడిగాను.

వచ్చిందన్నట్టు తల ఊపాడు.


''సెవెన్‌సీటర్ ఎక్కారా?'' అడిగాను. అడుగుతూంటే నాకే నవ్వు వచ్చింది. అతడు కలను



## 'సూపర్ స్టార్' నువ్వా? నేనా?



హీరోలు సఖ్యంగా ఉన్నా లేకపోయినా వాళ్ళ అభిమానులు మాత్రం మా హీరో గొప్పంటే మా హీరో గొప్పని వాదులాడుకుంటూనే ఉంటారు. తమ హీరోలకు ఇసుమంత అమర్యాద జరిగినా సహించలేరు. అలాంటిది ఏకంగా తమ హీరో బిరుదాన్నే ఇంకో హీరో కొట్టేస్తే ఎలా ఊరుకుంటారు. మన హీరోల్లో ఎవరికి వారికి వేర్వేరు బిరుదులుండడం ఒక ఆనవాయితీ. 'మెగాస్టార్' చిరంజీవి, 'యువరత్న' బాలకృష్ణ, 'యువసామ్రాట్' నాగార్జున, 'విక్టరీ' వెంకటేష్- ఇలా ప్రతీ హీరోకు ఒక బిరుదుంటుంది. మన ఆంధ్రాకు సంబందించినం తవరకూ 'సూపర్ స్టార్' అంటే కృష్ణ. కానీ తమిళంలో మాత్రం 'సూపర్ స్టార్' అంటే రజనీ కాంత్. ఇప్పుడు రజనీ తమిళ చిత్రం ప్రతీదీ పెద్ద హంగామాతో మన తెలుగులో కూడా విడుదలతోతుంది. కృష్ణ కూడా సినిమాలు తగ్గించుకోవడంతో నెమ్మదిగా ఈ సూపర్ స్టార్ అనే బిరుదం తెలుగులో కూడా రజనీ కాంత్‌ను ఉద్దేశించే వాడటం మొదలైంది. రజనీ కాంత్ కొత్త చిత్రం 'కథానాయకుడు' ఆంధ్రాలో కూడా అట్టహాసంగా విడుదలైంది. దాని పోస్టర్ల నిండా రజనీకాంత్‌ని సూపర్ స్టార్ అని సంబోధించడం కృష్ణ అభిమానులకు నచ్చటంలేదట. ప్రస్తుతం ఈ విషయమై ఏదో ఒకటి చేయాలన్న యోచనలో ఉన్నారట. తమిళ సూపర్ స్టార్‌ని తెలుగులో వేరే బిరుదు వాడుకొనేందుకు ఒప్పించడం ఈ యోచనల్లో ఒకటి.



నిజమని భ్రమపడుతున్నాడు. నేను ఆ భ్రమ నిజమన్నట్టు ప్రవర్తిస్తున్నాను.

''సెవెన్‌సీటర్ ఆగింది. నేను ఎక్కాలను కునేలోగా వెళ్లిపోయింది. అలా రెండు మూడు మార్లు జరిగింది. దాన్లో ఎక్కాలన్న నా నిశ్చ యాన్ని పరీక్షిస్తున్నట్టు అనిపించింది. నాకూ పట్టుదల పెరిగింది. అది ఆగీ ఆగకముందే దూకాన'' నిశ్శబ్దమై పోయాడు.

''ఏమయింది?'' అడిగాను కుతూ హలంగా.

అతడు మాట్లాడలేదు.

''ఏమయింది?'' రెట్టించాను.

''సెవెన్‌సీటర్ ఖాళీగా ఉంది. ఎందుకో దాన్లో అడుగుపెడుతూంటేనే భయంగా అనిపించింది. నా సమాధిలోకి అడుగుపెడు తున్నట్టు అనిపించింది.''

''తరువాత ఏమయింది?''

''దిగిపోవాలనుకున్నాను. ఇంతలో అది స్టార్టయింది. చేసేది లేక కూచున్నాను. పిల్ల వాడు వచ్చి డబ్బులడిగాడు. జేబులోంచి డబ్బులు తీసి ఇస్తూ వాడి వైపు చూశాను. కెవ్వుమని కేక పెట్టాను. మెలకువ వచ్చేసింది. చూడండి, చెప్తూంటేనే నా వెంట్రుకలు ఎలా నిక్క పొడుచుకుంటున్నాయే!''

చూపించాడు.

భ్రాంతికీ, నిజానికీ మధ్య తేడా తెలుసు కోలేకపోతున్నాడు. భార్య మరణం ఇతడిని మానసికంగా క్రుంగదీసింది. నిజంతో రాజీ పడలేకపోతున్నాడు.

మన మనస్సులోని తీరని కోరికలు, భయా లను, మనస్సు కలల రూపంలో వెళ్ళగ్రక్కు తుంది. ఇతను గిల్టీ ఫీలింగ్‌తో బాధపడు తున్నాడు.

''ఎందుకని అంత భయం?'' పైకి అడిగాను.

''పిల్లవాడి ముఖం చితికిపోయి ఉంది'' ఏడవసాగాడతడు.

ఓదార్చాను.

''భయపడకండి. మీ భార్య మరణం, అదీ మీ చేతుల్లో మరణించటం, మిమ్మల్ని బాగా కృంగదీసింది. చివరి క్షణంలో ఆమె పడిన బాధను మీరు ప్రత్యక్షంగా చూశారు. ఆ బాధను అనుభవించటం ద్వారా మీ నేర భావనను తగ్గించాలని మీ మెదడు ప్రయత్నిస్తోంది. ఒకోసారి ఇలా జరుగుతూంటుంది''

''ఏమో... నాకు భయంగా ఉంది'' అన్నాడు.

''మనం బలహీనంగా ఉన్నప్పుడే ఇలాంటి భయాలు మనల్ని పీడిస్తాయి. ధైర్యంగా ఉండండి. మీకేం కాదు''

''నాకింకా బ్రతకాలని ఉందని ఏడ్చింది. నన్ను వదలాలని లేదని ఏడ్చింది'' అతడి కళ్లల్లో నీళ్లు కదిలాయి.

ధైర్యం చెప్పి పంపేశాను.

కలలు రిపీటవుతాయన్నది తెలుసుకానీ ఇలా కన్నంటుకున్నప్పుడల్లా ఒక్క అడుగు సీరియల్‌గా ముందుకు జరిగే కల గురించి ఎక్కడా వినలేదు. అందుకు నా గురువు 'ప్రొఫెసర్‌కి' ఫోను చేశాను. నేను చెప్పిందంతా విని ''ఇంటరెస్టింగ్ కేస్. ఈసారి వస్తే పంపించు'' అన్నాడు.

***

వారం తరువాత వచ్చాడు అతడు మళ్లీ. ఈసారి ఇంకా క్రుంగిపోయి ఉన్నాడు.

''ఇంకా కల వస్తోందా?'' అడిగాను కుతూహలంగా.

''వస్తోంది. కలలో సంధ్య కనిపించింది'' అన్నాడు.

''ఎలా?'' అడిగాను. మొత్తానికి అతని మనస్సులో పూర్తిగా నేరభావనను ప్రక్షాళన చేస్తే కానీ అత డిని వదిలేట్టు లేదు అను కున్నాను.

''నేను సెవెన్‌సీటర్ ఎక్కాను. పిల్లవాడు డబ్బులడిగాడు. వాడి ముఖం చూడకుండా డబ్బులిచ్చాను. చుట్టు చూశాను. ఎక్కి నప్పుడు సెవెన్‌సీటర్ ఖాళీగా అనిపించింది. కానీ నేను చుట్టు చూస్తుంటే ఒకరొకరుగా కనిపించారు. అందరూ శవాల్లా వున్నారు. నాకు వణుకు వచ్చింది. శవాలున్న సెవెన్‌సీటర్‌లో ఎక్కానని అర్థమయింది. వాళ్లల్లో బ్రతికి ఉన్నవాడిని నేనే. దిగిపో వాలనుకున్నాను. కానీ కదలలేకపోయాను''

''ఎందుకని?''

''దిగాలనుకోగానే కనిపించింది సంధ్య. ముందు సీటులో కూచుంది. నేను దిగాలనుకోగానే వెనక్కు తిరిగి చూసి నవ్వింది''

వింటుంటే, ఎంత వద్దనుకున్నా నా ఒళ్లు జలదరించింది.

''సంధ్య కనబడగానే నాకు ఉలిక్కిపడి మెలకువ వచ్చింది. మీరు ఇదంతా భ్రాంతి అనకండి. అచేతన ఆడిస్తున్న ఆట అనకండి. ఇదంతా నిజమనిపిస్తోంది. నిజంగా, నిద్రలో నేను ఆ సెవెన్‌సీటర్‌లో ప్రయాణం చేస్తున్నట్టే అనిపిస్తోంది. కల అంటే నమ్మకం కుదరటం లేదు. సంధ్యకు నన్ను వదలాలని లేదు. అందుకని నన్ను తన దగ్గరకు పిలిపిం చుకోవాలనుకుంటున్నట్టుంది. కలలో నేను చచ్చిపోతే, నిజంగా చచ్చిపోతానా?'' బేలగా అడిగాడు.

అతడి భయాలన్నీ అర్థరహితాలని నాకు తెలుసు. కానీ, మన ప్రపంచమంతా మెదడు ఆడించే ఆట. మెదడేం చూపిస్తే మనకదే కనిపిస్తోంది.

''కలల ప్రపంచం వేరు. జీవితం వేరు.

కలలో మనం ఎగుర్తాం. కలగంటున్నప్పుడు అది నిజం అనిపిస్తుంది. కానీ నిజంగా ఎగురుతామా? కలలో ఎవరో మన వెంట పడతారు. అప్పుడు నిజమే అని పిస్తుంది. కానీ అది నిజమా? అలాగే కలల్లో ఒకో సారి మనం చచ్చిపోతాము. నిజంగా చచ్చి పోతామా? కలల ప్రపంచం, నిజజీవితం ఎప్పుడూ కలవవు'' సిద్ధంగా చెప్పాను.

తల అడ్డంగా ఊపాడతడు.

''మీరన్నది మనకు వర్తిస్తుంది. దయ్యాలకు భౌతిక ప్రపంచ నియమాలతో పని లేదు. వీటికి అవి అతీతం. వాటి నిజమైన ప్రపంచం కలల ప్రపంచమే అనిపిస్తోంది'' అన్నాడు.

ఎంత వద్దనుకున్నా అతడి ఆందోళన తగ్గించేందుకు నిద్రమాత్రలు రాయక తప్పటం లేదు.

''రోజుకి ఒకటే తీసుకోవాలి'' హెచ్చరించి పంపాను.

రెండు రోజుల్లో మళ్లీ వచ్చాడు.

''కలలో చచ్చిపోతే నేను నిజంగా చచ్చిపోతాను. సెవెన్‌సీటర్ నుంచి దిగాలని ప్రయత్నించినా దిగలేక పోతున్నాను'' ఏడవటం మొదలుపెట్టాడు. ''ఈసారి కలవస్తే నేను చచ్చిపోతాను''

అతడిని బుజ్జగించాను. ఊరడించాను. నెమ్మదిగా విషయం రాబట్టాను.

''ఈసారి కల కాస్త ముందుకు వెళ్లింది. సంధ్య నా వైపు చూసి రమ్మంది. నేను కదలాలని అనుకున్నాను. కదలలేకపోయాను. ఇంతలో... ఇంతలో..'' భోరున ఏడవసాగాడు.

ఏడుపు మధ్య చెప్పాడు.

''సంధ్య హఠాత్తుగా సెవెన్‌సీటర్ ముందు వైపు తిరిగింది. ఆమె ముఖంలో భయం స్పష్టంగా కనిపిస్తోంది. ఒక లారీ వేగంగా వస్తోంది. సెవెన్ సీటర్‌ని తాకింది. సంధ్య గాల్లోకి ఎగిరింది... నాకు మెలకువ వచ్చింది. ఆరోజు ఆక్సిడెంట్ జరిగినప్పుడు నేను రోడ్డుమీద ఉన్నాను. బ్రతికాను. కానీ ఇప్పుడు నేను సెవెన్‌సీటర్‌లో ఉన్నాను. ఈసారి నా పని అయిపోతుంది. ఈసారి వచ్చేది నా ఆఖరి కల''

ఏం చెప్పాలో తోచలేదు. అతడి భయం పెరుగుతోంది. తప్ప తగ్గటం లేదు. ఎంత సముదాయించినా వినటం లేదు. నాకు మొదటి సారిగా భయం వేసింది. నేను ముందే అతడి మాటలను సీరియస్‌గా పట్టించుకోవాల్సింది. పొరపాటు చేశాననిపిస్తోంది. అందుకే అతడిని ప్రొఫెసర్ దగ్గరకు వెళ్లమన్నాను. అతడి ముందే ప్రొఫెసర్‌కి ఫోను చేసి చెప్పాను.

రెండు రోజుల తరువాత ప్రొఫెసర్ నుంచి ఫోను వచ్చింది.

''ఏదీ నువ్వు పంపుతానన్న పేషెంట్?''అని అడిగాడు ప్రొఫెసర్.

నేను సమాధానం ఇచ్చేలోగా, తలుపు తట్టి ఇన్‌స్పెక్టర్ విజయ్ లోపలకు వచ్చాడు.

''నేను మళ్లీ ఫోను చేస్తాను'' ప్రొఫెసర్‌తో చెప్పి ఫోను పెట్టేశాను.

విజయ్‌ని పలకరించాను.

మనసు కీడును శంకిస్తోంది.

''శరత్‌కుమార్ తెలుసా మీకు?'' అడిగాడు విజయ్.

''తెలుసు. నా పేషెంట్. మానసిక రోగి. అంత కన్న వివరాలు చెప్పలేను'' అన్నాను.

''అతడు నిన్నరాత్రి మరణించాడు''

''ఎలా?''

''అదే అర్థం కావటం లేదు. పోస్ట్‌మార్టమ్ రిపోర్టులో నిద్రమాత్రలు అధికంగా తీసుకోవటం వల్ల మరణం సంభవించిందని తేలింది. మీ ప్రిస్కిప్షన్ దొరికింది''

''అతడు డిప్రెషన్‌తో బాధపడుతున్నాడు..'' ఏదో చెప్పబోయాను. అతడు నా మాటలు విన్నట్లులేదు. చెప్తూనే ఉన్నాడు.

''కానీ అతడి శరీరం చూస్తే ఎవరో కసితీరా బలమైన ఆయుధంతో కొట్టి నుజ్జునుజ్జు చేసినట్టుంది. అతడు ఇంట్లో బెడ్డుమీద పడుకుని ఉండకపోతే, బయట ఏ లారీనో అతడి మీద నుంచి పోయిందనుకునే వాళ్లం. పైగా, అతడు నిద్రమాత్రల వల్ల మరణించాడు. మరణించిన వాడిని అంతగా కొట్టి చంపాల్సిన అవసరం ఏముంది? అందుకే అది హత్య అనలేక పోతున్నాను. ఆత్మహత్య అనిపించటంలేదు''

''అతడి భార్య పోయినప్పటి నుంచీ డిప్రెస్డ్‌గా ఉన్నాడు'' అని చెప్పాను.

''అలాగా'' అన్నాడు. కాస్సేపు అదీ ఇదీ మాట్లాడి వెళ్లిపోయాడు.

అతడు వెళ్లిన తరువాత తలుపులు దగ్గరకు వేసేశాను. ఒక్క క్షణం స్థిమితంగా కూచుని జరిగిన దాన్ని విశ్లేషించాలనిపించింది.

సీట్లో కూచుంటూ, యథాలాపంగా ఎదురుగా చూసి అదిరిపడ్డాను. వెంట్రుకలు నిక్కబొడుచుకున్నాయి.

ఎదురుగా శరత్‌కుమార్ కూచుని ఉన్నాడు. నవ్వుతున్నాడు.

నేనేదో అనబోయాను. నోట్లోంచి మాట రాలేదు.

అప్పుడు గమనించాను. అతడి పక్కన ఒక అమ్మాయి కూచుని ఉంది.

ఇద్దరూ నన్ను చూసి పలకరింపుగా నవ్వుతున్నారు.

కుర్చీలోంచి లేచి పరుగెత్తాలనుకున్నాను. కానీ... నేను ఉన్నది నా ఆఫీసులో కాదు... సెవెన్‌సీటర్లో !

అది వేగంగా పరుగిడుతోంది !!!

★

## ఎప్పుడూ యువకుణ్ణే!



**ఇటీవలే** తన 47వ పుట్టిన రోజు జరుపుకున్న బాలీవుడ్ యాక్షన్ హీరో సునీల్ శెట్టి యాభయ్యో పడికి దగ్గర పడటం తనకేం ఆందోళన కలిగించడం లేదని అంటున్నాడు. ''యాభై ఐతే ఏంటి, అరవై ఐతే ఏంటి ? నేనెలాగు అంత వయస్సున్నట్టు కనిపించను కదా. నా శరీర ధారుఢ్యం ఎవరిలోనన్నా ప్రేరణ కలిగిస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది. అందుకే ఎవరన్నా వయస్సడిగితే గర్వంగా చెప్తాను. ఎందుకంటే నన్ను చూసి ఈ వయస్సులో కూడా ఇంత ఫిట్‌గా ఎలా ఉంటున్నారని వాళ్లడగనే అడుగుతారు. అది వాళ్లలో శారీరక దారుఢ్యం పెంచుకోవాలన్న ఆసక్తి కలిగిస్తే అంతకన్నా ఆనందం ఏముంది'' అంటున్నాడు. సునీల్ శెట్టికి తన బిల్డింగ్‌లోనే సొంత వ్యాయామ శాల ఉంది. అక్కడ తను వ్యాయామం చేయడమే కాక చుట్టు పక్కల ఇళ్ల వాళ్లందరికీ కూడా వ్యాయామం చేయడం నేర్పిస్తాడు. ''నా వ్యాయామ శాలలో అరవై, డెబ్బైల వయస్సున్న వృద్ధులు కూడా వస్తుంటారు. వాళ్ల చేత వ్యాయామం చేయించడం, వాళ్ల ఆహారపు అలవాట్లను చక్కదిద్దడం ఇవన్నీ చేస్తుంటే చాలా గర్వంగా ఉంటుంది'' అంటున్నాడు.